RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 28 | శనివారం 23 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# భారత్ ఎన్నటికీ తలవంచదు



సరిహద్దు చొరబాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు

జీరో టాలరెన్స్ పాలసీని అనుసరించనున్నాం

ఏడాదిలోగా సమగ్ర 'స్మార్ట్ బోర్డర్' పాలసీ

బీఎస్ఎఫ్‌ను అధునాతన టెక్నాలజీతో సన్నద్ధం చేస్తాం

పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించాలి

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

2 లో..

సరిహద్దు చొరబాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ఇందుకోసం జీరో టాలరెన్స్ పాలసీని అనుసరించనున్నామనీ, దేశ సరిహద్దులను మూసివేసేందుకు ఏడాదిలోగా సమగ్ర 'స్మార్ట్ బోర్డర్' పాలసీని తీసుకురానున్నామని చెప్పారు. అక్రమ వలస దారులను వెనక్కి తిప్పిపంపుతామని స్పష్టం చేశారు.

న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బంది సమావేశ ంలో అమిత్‌షా మాట్లాడుతూ, అక్రమ వలసలను కృత్రిమంగా దేశ జనాభాలో మార్పు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు.



## రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..

దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకు?' అని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది.

2



## విజయ్ క్యాబినెట్ విస్తరణ.. ప్రభుత్వంలో కొత్తగా మరో ఇద్దరి చేరిక

తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం శుక్రవారంనాడు మరోసారి మంత్రివర్గ విస్తరణ జరిపింది. ప్రభుత్వంలో మరో ఇద్దరికి చోటు కల్పించింది. టీవీకేకు బయట నుంచి మద్దతిస్తామని ఇంతకుమందు ప్రకటించిన విడుదలై చిరుతైగళ్ కట్చి , ఇండియన్ యూని యన్ ముస్లిం లీగ్ ) అధికార కూటమిలో చేరాయి.

2



## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల.. ఏపీలో ఖాళీ కానున్న 4 స్థానాలు

దేశంలో వివిధ రాష్ట్రాల్లోని పలువురు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం మరికొన్ని రోజుల్లో ముగియ నుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం శు క్రవారం ఎన్నికల ప్రకటన విడుదల చేసింది. దేశంలో మొత్తం 10 రాష్ట్రాల్లో 24 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది.


2




## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 10 కేజీల గంజా స్వాధీనం.. ఒకరి అరెస్ట్

### బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే..

## ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం: హరీశ్ రావు



బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

వార్త 2లో

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు

## కోల్పోతున్న రైతులు: కేటీఆర్



తెలంగాణలో ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం సేకరణపై సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గన్నీ బ్యాగులు దొరకడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అబద్ధాలతో సీఎం రేవంత్ పాలనను నెట్టుకొస్తున్నారని అన్నారు.

వార్త 2లో

2




## డిప్యూటీ కలెక్టర్ నివాసంలో ఏసీబీ సోదాలు.. కేసు నమోదు

మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గతంలో పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆయనకి సంబం ధించిన 8 ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి తనిఖీలు చేపట్టారు.

## ఫ్యూచర్ సిటి కొనసాగుతుంది..ఎవరూ అడ్డుకోలేరు: అద్దంకి

హైదరాబాద్:

కల్వకుంట్ల తిక్కల్ రావు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. కెటిఆర్ పనికిమాలిన మాటలు మానుకోవాలని అన్నారు. అద్దంకి కెటిఆర్ కు కౌంటర్ ఇచ్చారు. పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకోం అని సిఎం కావాలని కెటిఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఫ్యూచర్ సిటి కొనసాగుతుందని.. ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. బండి భగీరథ్ కేసులో ప్రభుత్వం సరిగా స్పందించిందని నిందితుడిని అరెస్ట్ చేశారని తెలియజేశారు. దొంగలను కాపాడాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డికి లేదని అద్దంకి దయాకర్ రావు పేర్కొన్నారు.



### సచివాలయం వద్ద

## టిఆర్ఎస్ ధర్నా.. కవిత అరెస్ట్

హైదరాబాద్:

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిర సిస్తూ.. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సచివాలయం వద్ద ధర్నా చేశారు. వరి ధాన్యం రోడ్డుపై పోసి నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూస్తోందని.. అన్నదాతను అరిగోసలు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణ రైతు ల గోస ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి తెలి యాలనే సచివాలయం ఎదుట ధర్నా చేపట్టిన ట్లు కవిత తెలిపారు. రెండున్నర ఏళ్లలో వ్యవ సాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల్లో కల్లాల్లో ఉన్న ధాన్యంతో పాటు జొన్నలు కొనుగోలు చేయాలని డిమాం డ్ చేశారు. కవితతోపాటు ఆ పార్టీ కార్యకర్తల ను అరెస్టు చేసిన పోలీసులు ఫలక్‌నుమా పీఎ స్‌కు తరలించారు.



# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకు?' అని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది.వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' (ధనిక, ఉన్నత శ్రేణి) పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ (శుక్రవారం) ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

**తరతరాల కోటాతో వ్యవస్థ నుంచి బయటపడలేం!**

విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉంది' అని వ్యాఖ్యానించారు.ంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది.

**చివరి వ్యక్తికి అందని ఫలాలు**

ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది.

# విజయ్ క్యాబినెట్ విస్తరణ.. ప్రభుత్వంలో కొత్తగా మరో ఇద్దరి చేరిక

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం శుక్రవారంనాడు మరోసారి మంత్రివర్గ విస్తరణ జరిపింది. ప్రభుత్వంలో మరో ఇద్దరికి చోటు కల్పించింది. టీవీకేకు బయట నుంచి మద్దతిస్తామని ఇంతకుమందు ప్రకటించిన విడుదలై చిరుతైగళ్ కట్చి , ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ) అధికార కూటమిలో చేరాయి. పాపనాశం అసెంబ్లీ నియోజకవర్గం ఐయూఎంఎల్ ఎమ్మెల్యే ఏఎం షాజహాన్, తిండివనం నియోదకవర్గం వీసీకే ఎమ్మెల్యే వన్ని అరసు శుక్రవారంనాడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. టీవీకే ప్రభుత్వం కీలకమైన మంత్రివర్గ విస్తరణ గురువారంనాడు జరిపింది. వీసీకే, ఐయూఎంఎల్‌ను కూడా ప్రభుత్వంలో చేరాలని కోరింది. అయితే పేర్ల ఖరారు విషయంలో ఆ రెండు పార్టీలు జాప్యం చేశాయి. దీంతో 23 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, టీవీకేకు చెందిన 21 మంది ఉన్నారు. దీనికంటే ముందు ముఖ్యమంత్రితో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం ప్రమాణస్వీకారం చేశారు. మొత్తం 35 మందికి క్యాబినెట్‌లో అవకాశం ఉండగా, రెండో ఖాళీలు మిగిలాయి. వీసీకే, ఐయూఎంఎల్ తాజాగా ప్రభుత్వంలో చేరడంలో మంత్రి కొలువుల భర్తీ పూర్తయింది.కాగా, ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వ విశ్వాస తీర్మానికి అనుకూలంగా ఓటు వేసిన అన్నాడీఎంకే రెబల్ వర్గానికి చెందిన 25 మంది ఎమ్మెల్యేలకు టీవీకే ప్రభుత్వంలో చోటు దక్కలేదు. గురువారం మంత్రివర్గ విస్తరణ సందర్భంగా రెబల్ ఎమ్మెల్యేలలోని తొమ్మది మంది షణ్ముగం వర్గానికి దూరంగా ఉండిపోయారు. రాబోయే రోజుల్లో చాలామంది పార్టీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు వెనక్కి తీరిగి వస్తారని అన్నాడీఎంకే గట్టి నమ్మకంతో ఉంది.

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల.. ఏపీలో ఖాళీ కానున్న 4 స్థానాలు

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో వివిధ రాష్ట్రాల్లోని పలువురు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఎన్నికల ప్రకటన విడుదల చేసింది. దేశంలో మొత్తం 10 రాష్ట్రాల్లో 24 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. జూన్ 1వ తేదీన ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపింది. జూన్ 1 నుంచి జూన్ 8 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొంది.జూన్ 9వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుందని.. జూన్ 10వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని వివరించింది. జూన్ 18వ తేదీన ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామంది. అదే రోజు కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాన్ని ప్రకటిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. గుజరాత్‌లో 4, కర్ణాటకలో 4, మధ్యప్రదేశ్‌లో 3, రాజస్థాన్‌లో 3, జార్ఖండ్‌లో 2 స్థానాలతో పాటు మణిపూర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరంలో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.వాటితో పాటూ ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. జూన్ 21వ తేదీతో వైసీపీ నుంచి ఎంపికైన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్‌తో పాటు టీడీపీ నుంచి ఎంపికైన సానా సతీష్ పదవీ కాలం ముగియనుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమిలోని పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. దాంతో ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు ఆయా పార్టీలు సొంతం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయనే చర్చ నడుస్తోంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న రైతులు: కేటీఆర్

హైదరాబాద్,

తెలంగాణలో ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం సేకరణపై సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గన్నీ బ్యాగులు దొరకడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అబద్ధాలతో సీఎం రేవంత్ పాలనను నెట్టుకొస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లాలో నలుగురు రైతులు చనిపోయారని.. కానీ ఒక్కరైతు కూడా చనిపోలేదని మంత్రులు మాట్లాడటం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు 35శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని మాజీ మంత్రి విమర్శించారు. రైతులే కాదు.. కాంగ్రెస్ కార్యకర్తలూ ధర్నా చేస్తున్నారని తెలిపారు. నిన్న(గురువారం) సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో కూడా రైతులు ధర్నా చేశారని అన్నారు. సంక్షోభాన్ని గుర్తించకుండా సీఎం అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ విషయంలోనూ ప్రణాళిక లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

# భారత్ ఎన్నటికీ తలవంచదు

**సరిహద్దు చొరబాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు**

**జీరో టాలరెన్స్ పాలసీని అనుసరించనున్నాం**

**ఏడాదిలోగా సమగ్ర 'స్మార్ట్ బోర్డర్' పాలసీ**

**బీఎస్ఎఫ్‌ను అధునాతన టెక్నాలజీతో సన్నద్ధం చేస్తాం**

**పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించాలి**

**కేంద్ర హోం మంత్రి అమిత్‌షా**

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

సరిహద్దు చొరబాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ఇందుకోసం జీరో టాలరెన్స్ పాలసీని అనుసరిం చనున్నామనీ, దేశ సరిహద్దులను మూసివేసేందుకు ఏడాదిలోగా సమగ్ర 'స్మార్ట్ బోర్డర్' పాలసీని తీసుకురానున్నామని చెప్పారు. అక్రమ వలస దారులను వెనక్కి తిప్పిపంపుతామని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బంది సమావేశ ంలో అమిత్‌షా మాట్లాడుతూ, అక్రమ వలసలను కృత్రిమంగా దేశ జనాభాలో మార్పు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. దేశ డెమోగ్రాఫిక్స్‌ను సురక్షితంగా ఉంచేందుకు



అక్రమ వలసదారులను ప్రభుత్వం గుర్తించి ప్రతి ఒక్కరిని వెనక్కి పంపిస్తుందని స్పష్టం చేశారు. ఇందు కోసం దేశంలోని 6,000 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి అభేద్యమైన భద్రతా గ్రిడ్‌ను అమలు చేస్తుందని చెప్పారు. స్మార్ట్ బోర్టర్ కాన్సెప్ట్ కింద రాడార్లు, అడ్వాన్స్‌డ్ కెమెరాలతో బీఎస్‌ఎఫ్‌ను అధునాతన టెక్నా లజీతో సన్నద్ధం చేస్తామని వివరించారు. బీఎస్ఎఫ్ నేరుగా రాష్ట్ర పోలీసులు, జిల్లా కలెక్టర్లు, విలేజ్ పట్వారీల సమన్వయంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను విస్తరించుకోవాలని, అక్రమ చొరబాటుదారులను, పశువుల అక్రమ రవాణా మార్గాలను గురించాలని అమిత్‌షా సూచించారు. పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపుర రాష్ట్రాలను కలుపుకుని కలుపుతూ సెక్యూరిటీ గ్రిడ్ ఏర్పాటు జరుగుతుందని, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హోం శాఖ త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. వామపక్ష తీవ్రవాదం నిర్మూలనపై మాట్లాడుతూ, సమస్యను కంట్రోల్ చేయడం కేవలం భద్రతగా చూడరాదని, ఈ బెడదను సమూలంగా పెకిలించాల్సిందేనని అన్నారు. వాపక్ష తీవ్రవాదం ఎలా నిర్మూలించామో అదే రేతిలో చొరబాటుదారులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఫ్రంట్‌లైన్ జవాన్లకు సహకరించేందుకు ఉన్నతస్థాయి డెమోగ్రఫీ మిషన్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్టు అమిత్‌షా ప్రకటించారు. దేశభద్రతకు బీఎస్ఎఫ్ అందిస్తున్న సేలను అమిత్‌షా ప్రశంసించారు. 1965లో బీఎస్ఎఫ్‌ను కేవలం 25 బెటాలియన్లతో ప్రారంభించగా ఇప్పుడది 2,70,000 మందితో పటిష్టమైన దళంగా ఏర్పడిందని, ప్రపంచంలోనే అతిపెద్ద సరిహద్దు రక్షణ దళంగా నిలిచిందని అన్నారు. సరిహద్దుల పటిష్టత విషయంలో బీఎస్ఎఫ్ ఎప్పుడూ వెనుకంజ వేయలేదన్నారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా శత్రువును చిత్తుచేస్తూ వచ్చారని, దేశం ఎప్పుడూ తలవంచుకునే పరిస్థితి రాలేదని అన్నారు. విధి నిర్వహణలో అసమాన సేవలందించిన బీఎస్ఎఫ్ సిబ్బందిని హోం మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు.

# బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం: హరీశ్ రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు.ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ప్లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 10 కేజీల గాంజా స్వాధీనం.. ఒకరి అరెస్ట్

హైదరాబాద్, , అన్వేషనేత్రం ప్రతినిధి

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో(శంషాబాద్) మరోసారి గాంజా స్మగ్లింగ్ యత్నం బయటపడింది. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి లగేజీలో 10 కేజీల గాంజాను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. గాంజా స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. లగేజీ బ్యాగ్ కింది భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన ప్యాకెట్లలో గాంజాను దాచి తరలించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. స్కానింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించడంతో లగేజీని తనిఖీ చేయగా గాంజా స్మగ్లింగ్ ఉదంతం బయటపడింది. అధికారులు గాంజాను స్వాధీనం చేసుకుని.. నిందితుడిని ముమ్మరంగా విచారిస్తున్నారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. స్మగ్లింగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్నవారిని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.శంషాబాద్ ఎయిర్‌పోర్టు కొన్ని నెలలుగా డ్రగ్ స్మగ్లింగ్‌కు హాట్ స్పాట్‌గా మారింది. బ్యాంకాక్, దుబాయ్ వంటి నగరాల నుంచి గాంజా తరలింపు యత్నాలు తరచుగా జరుగుతున్నాయి. ఏప్రిల్ నెలలో 13.2 కేజీల గాంజా పట్టుబడగా.. ఓ ప్రయాణికుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఈనెలలో(మే నెల) రెండు సందర్భాల్లో 8.7 కేజీల గాంజాను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికులు బాటిళ్లు, స్నాక్స్ టిన్లలో గాంజాను దాచినట్లు అధికారులు తెలిపారు.





# డిప్యూటీ కలెక్టర్ నివాసంలో ఏసీబీ సోదాలు.. కేసు నమోదు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గతంలో పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆయనకి సంబంధించిన 8 ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో వంశీ మోహన్‌కు సంబంధించి.. రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతడిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును అధికారులు నమోదు చేశారు.పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కాజేసినట్లు వంశీ మోహన్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. శేరిలింగంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో వంశీ మోహన్ ఆర్డీవోగా పనిచేశారు. అలాగే అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమిని ఆయన కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు భూమిని తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి.. దానిని రియల్టర్‌కు కట్టెబట్టినట్లు విమర్శలు వచ్చాయి.ఇక ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్‌ను వంశీ మోహన్ తీసుకున్నట్లు కూడా ఈ సోదాల్లో ఏసీబీ గుర్తించినట్లు తెలుస్తుంది. ఈ ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో వంశీ మోహన్‌ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# విషాదం.. ఎవరెస్ట్ ఎక్కి కిందకు వస్తుండగా.. ఇద్దరు భారతీయులు మృతి

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ పర్వతంపై విషాదం చోటు చేసుకుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి కిందకు దిగి వస్తుండగా ఇద్దరు భారతీయులు మృతి చెందారు. మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా నేపాల్ అధికారులు గుర్తించారు. కిందకు దిగుతున్న సమయంలో వాళ్లు తీవ్రంగా అలసిపోయారని.. రక్షించేందుకు గైడ్స్ తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. బుధవారం ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన 274 మంది పర్వతారోహకులలో సుందీప్ ఆరే సహా తులసి రెడ్డి పాల్పునూరి, అజల్ పాల్ సింగ్ అనే



మరో ఇద్దరు భారతీయులు ఉన్నట్లు నేపాల్ ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఒకే రోజులో అత్యధిక సంఖ్యలో ఎవరెస్టును అధిరోహఇంచిన బృందంగా వీరు ఒక కొత్త రికార్డు నెలకొల్పారు. అయితే పర్వతం దిగుతున్న సమయంలో సందీప్ ఆరే మృతి చెందారు. గురువారం సాయంత్రం మరో బృందం పర్వత శిఖరాన్ని చేరుకొని తిరిగి వస్తుండగా అరుణ్ కుమార్ తివారీ కూడా మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

## పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'

## నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'

## 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్








రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. ది ఇన్సిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డిఫైన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళు
న్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ఫైనాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ఫైనాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ -- ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన లంబాడ ప్రజాప్రతినిధులు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో "సంత్ సేవాలాల్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి.సీఎంను కలిసిన ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ .





-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కౌమార బాలికల హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు-ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు..ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు..ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ డైరెక్టర్ గారి మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్



చనాగార్జునసాగర్ నియోజకవర్గం

నిడమానూరు మండలం నారామ్మగూడెం గ్రామానికి చెందిన మాజీ ూాజా డైరెక్టర్ గడ్డం గోవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గారి మాతృమూర్తి కీ.శే గడ్డం మట్టమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారుఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ వల్లబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుబ్బకుల రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కోటి రెడ్డి, గోపాల్ రెడ్డి, వేముల సైదిరెడ్డి రెడ్డి, కట్టెబోయిన వెంకటయ్య, కట్టెబోయిన శ్రీకాంత్, బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, కొర్రపిడత సురేష్ యాదవ్, కొర్రపిడత సైదులు, రావుల రాము యాదవ్, మన్నెం కోటి,రాగం భార్గవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో టెస్లా ఇవి కార్ల షోరూం...

ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదరాబాద్ లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు



చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్‌వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. టెస్లా దీర్ఘకాలిక సాంకేతిక లక్ష్యాలకు తెలంగాణలో ఉన్న ఎకోసిస్టం బాగా సరిపోతుందని ఆయన తెలిపారు. నగరంలో ఉన్న సెమీకండక్టర్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా తదుపరి తరం ఎలక్ట్రిక్, స్మార్ట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన చిప్స్, సెన్సార్ల అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. దేశంలో ప్రస్తుతం కార్ల మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వాటా సుమారు 4 శాతం మాత్రమే ఉందని, ఈ రంగంలో భారీ అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, హైదరాబాద్‌ను క్లీన్ టెక్నాలజీ, ఆధునిక మొబిలిటీకి ప్రపంచస్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసే సంకల్పంతో ఉందని పేర్కొన్నారు.

# తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన





వైద్య ఆరోగ్యశాఖలో కొనసాగుతున్న బదిలీల ప్రక్రియలో జరుగుతున్న జాప్యం మరియు +.ా.వీం.చీశీ.38 కు విరుద్ధంగా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించే ప్రయత్నాలపై తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (౧++ణూ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
ఈరోజు హైదరాబాద్ కోటి లోని ఔవీజు కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ౧++ణూ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన +.ా.వీం.చీశీ.38 ప్రకారమే ఎటువంటి మార్పులు, వక్రీకరణలు, ఎంపికచేసిన అమలు లేకుండా బదిలీలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా "ఫోకల్" -- "నాన్ ఫోకల్" ప్రాంతాల నిర్వచనాలను మార్చే ప్రయత్నాలు రాష్ట్రవ్యాప్తంగా వైద్యుల్లో తీవ్ర అసంతృప్తి, అనుమానాలు, వివక్ష భావనలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు."ఫోకల్ -- నాన్ ఫోకల్ అంశం తేనె తుట్టె వంటిది... దాన్ని అనవసరంగా కదిలించకూడదు" అని నాయకులు వ్యాఖ్యానించారు.అనేక సంవత్సరాలుగా బదిలీల కోసం ఎదురుచూస్తున్న వైద్యులు తీవ్ర నిరాశలో ఉన్నారని, ఇప్పటికే నోటిఫై చేసిన మార్గదర్శకాలకతీతంగా కొత్త అర్థాలు, కొత్త షరతులు తీసుకువస్తూ బదిలీలను మరింత ఆలస్యం చేయడం సమంజసం కాదని ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.
ముఖ్య డిమాండ్లు:
1. రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లకు కనీసం 2 సంవత్సరాల అర్హత అమలు చేయాలి.
2. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులను, ఆ వైద్యుడు స్వయంగా కోరితే గానీ లేదా మరొక వైద్యుడు ఆ పోస్టును స్వచ్ఛందంగా కోరుకుంటే గానీ తప్ప, బలవంతపు మాండేటరీ షిఫ్టింగ్ చేయకూడదు. 3. బదిలీల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఆఫ్‌లైన్ / ఫిజికల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి.ఔవీజు, ణౕ, ఎూ కమిషనరేట్ స్థాయిలో జరుగుతున్న ఆలస్యం మరియు సమన్వయ లోపాలపై కూడా నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.డాక్టర్లలో అసహనం పెరిగే పరిస్థితులు సృష్టించకుండా, ప్రభుత్వం వెంటనే స్పష్టతతో, పారదర్శకంగా, +.ా.వీం.చీశీ.38 ప్రకారం బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ౧++ణూ డిమాండ్ చేసింది.
డా. బి. నరహరి
రాష్ట్ర అధ్యక్షుడు
డా. ఆర్. లాలు ప్రసాద్ రాథోడ్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
డా. ఎం. కె. రౌఫ్
రాష్ట్ర ఖజాంచీ
రాష్ట్ర కార్యవర్గం
తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఈ కార్యక్రమంలో డా బి రమేష్, డా పల్లం ప్రవీణ్, డా రమేష్ డా మురళి తదితరులు పాల్గొన్నారు.


# కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**10వ టాపర్లకు మంత్రి కోమటిరెడ్డి సర్‌ప్రైజ్ గిఫ్ట్**

**విమానంలో విశాఖ--అరకులోయ విద్యా విహారం**

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 22 :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఉన్నత లక్ష్యాలు పెంపొందించే దిశగా కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక సర్‌ప్రైజ్ గిఫ్ట్‌గా విమాన ప్రయాణంతో కూడిన విశాఖపట్నం--అరకులోయ విద్యా, విజ్ఞాన పర్యటనను అందజేశారు.గతంలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో మంచి మార్కులు సాధించిన వారికి ప్రత్యేక బహుమతి ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఉన్న క్యాంపు కార్యాలయంలో 14 మంది విద్యార్థులకు విమాన టికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,"చదువుతోనే మనిషికి విలువ వస్తుంది. పేదరికం నుంచి బయటపడటానికి విద్యే ప్రధాన ఆయుధం. ప్రతిభకు పేదరికం అడ్డంకి కాకూడదు" అని పేర్కొన్నారు.అలాగే,"మీ ఆలోచనలు ఉద్యోగం పొందడానికే పరిమితం కాకూడదు. భవిష్యత్‌లో ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలి" అంటూ విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి విద్యార్థులు విశాఖపట్నం పర్యటనకు బయలుదేరనున్నారు. పర్యటనలో విశాఖ బీచ్ సందర్శనతో పాటు అరకులోయలో విద్యా, విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థుల కోసం త్రీస్టార్



హోటల్‌లో బస ఏర్పాట్లు చేయగా, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది వెంట ఉండేలా చర్యలు చేపట్టారు. తమ జీవితంలో తొలిసారి విమాన ప్రయాణం చేయబోతుండటంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అనుభవం జీవితాంతం గుర్తుండిపోతుందని చెప్పారు. విద్య, సామాజిక సేవ, ప్రతిభా ప్రోత్సాహం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి రంగాల్లో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తోంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంస్కృతే శ్వాసగా.



మనిషి ఎక్కడ పుట్టాడన్నది అతని భౌగోళికతను చెబుతుంది. కానీ అతను ఎలా మాట్లాడుతున్నాడు, ఎలా ఆలోచిస్తున్నాడు, ఎలా పాడుతున్నాడు, ఎలా జీవిస్తున్నాడన్నది అతని సంస్కృతిని చెబుతుంది. ప్రపంచం ఎంత వేగంగా ముందుకు పరిగెడుతున్నా, ప్రతి జాతి తన మూలాలను, తన భాషను, తన సంప్రదాయాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. ఎందుకంటే సంస్కృతి అనేది కేవలం ఆచారాల సమాహారం కాదు; అది మనిషి ఆత్మ. ఒక జాతి చరిత్ర, భావజాలం, జీవన విధానం, కళలు, జానపదం, భాష, నమ్మకాలు అన్నీ కలిసిన జీవ ప్రవాహమే సంస్కృతి. ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో ప్రపంచ దేశాలు ఒకదానికొకటి దగ్గరవుతున్నాయి. సాంకేతిక విజ్ఞానం దేశాల మధ్య దూరాలను తగ్గించినా, సంస్కృతుల మధ్య భేదాలను కూడా కొంతవరకు చెరిపేస్తోంది. ప్రపంచమంతా ఒకే రకమైన ఆహారం, ఒకే రకమైన వస్త్రధారణ, ఒకే రకమైన వినోదాన్ని అలవాటు చేసుకుంటున్న వేళ స్థానిక సంస్కృతులు నిశ్శబ్దంగా వెనుకబడిపోతున్నాయి. అందుకే ఐక్యరాజ్యసమితి మే 21ను సాంస్కృతిక వైవిధ్య దినోత్సవంగా గుర్తించి ప్రపంచానికి ఒక గొప్ప సందేశం ఇచ్చింది. భిన్నత్వంలోనే మానవత్వం నిలుస్తుందని తెలియజేసింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు ఏడు వేలకుపైగా భాషలు మాట్లాడబడుతున్నాయని భాషా పరిశోధనలు చెబుతున్నాయి. కానీ ప్రతి రెండు వారాలకు ఒక భాష కనుమరుగవుతోందని కూడా గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. భాష అంతరించిపోతే ఆ భాషలోని జానపదం, కథలు, సామెతలు, పాటలు, భావోద్వేగాలు కూడా శాశ్వతంగా కనుమరుగవుతాయి. ఆఫ్రికా ఖండంలోని అనేక చిన్న తెగలు తమ భాషలను కోల్పోయి, తమ సంస్కృతిని గుర్తించలేని స్థితికి చేరుకున్నాయి. అమెరికాలో స్థానిక రెడ్ ఇండియన్ తెగల పాటలు, పురాణాలు ఇప్పుడు మ్యూజియంలలో మాత్రమే కనిపిస్తున్నాయి. ప్రపంచ అభివృద్ధి పేరుతో ఎన్నో మూల సంస్కృతులు చరిత్ర పుటలకే పరిమితమవుతున్నాయి. జపాన్ వంటి దేశాలు ఆధునిక సాంకేతిక రంగంలో ముందున్నా, తమ సంప్రదాయ సంస్కృతిని గట్టిగా పట్టుకున్నాయి. అక్కడ ఇప్పటికీ టీ వేడుకలు, సంప్రదాయ వస్త్రధారణ, పురాతన కళారూపాలకు గౌరవం ఉంది. ఫ్రాన్స్ తమ భాషను కాపాడుకోవడానికి ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చింది. దక్షిణ కొరియా తమ సంగీతం, సినిమాలు, సాంప్రదాయ కళలను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేస్తూ యువతలో సాంస్కృతిక గౌరవాన్ని పెంచుతోంది. చైనా తమ పురాతన జానపద కళలను పాఠశాల స్థాయి నుంచే బోధిస్తోంది. ఇలా ప్రతి దేశం తన మూలాలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. భారతదేశం విషయానికి వస్తే, ఇది భిన్న సంస్కృతుల జీవసంగమం. ప్రతి వంద కిలోమీటర్లకో పలుకుబడి మారుతుంది. ప్రతి రాష్ట్రానికీ తనకంటూ ఒక ప్రత్యేక సాహిత్య సువాసన ఉంది. దేశంలో వందలాది భాషలు, వేలాది జానపద కళారూపాలు, అనేక పండుగలు, సంప్రదాయాలు మన సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయి. యునెస్కో గుర్తించిన అనేక సాంస్కృతిక వారసత్వ సంపదలు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నాయి. అయినప్పటికీ ఆధునిక జీవన శైలి ప్రభావంతో గ్రామీణ కళలు, జానపద గేయాలు, స్థానిక పలుకుబడులు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఇక్కడి మాటల్లో మట్టి వాసన ఉంటుంది. జానపద గేయాల్లో జీవన సత్యాలు వినిపిస్తాయి. ఊరూరా వినిపించే ఒగ్గుకథలు, బుర్రకథలు, జంగం పాటలు, బతుకమ్మ గేయాలు ఈ నేల సంస్కృతికి ప్రతీకలు. తెలంగాణ పలుకుబడి కేవలం భాష కాదు; అది జీవనానుభవం. రైతు చెమట, కూలీ బాధ, అమ్మ ప్రేమ, పల్లె నవ్వు అన్నీ ఆ భాషలోనే వినిపిస్తాయి. కానీ ఇప్పుడు పిల్లలు తమ మాతృభాష కంటే పరాయి భాషలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇంట్లో తల్లిదండ్రులు మాట్లాడే మాటలు కూడా మారిపోతున్నాయి. ఈ మార్పు కొనసాగితే భవిష్యత్తులో మన పల్లె పలుకులు పుస్తకాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. సంస్కృతి కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కాదు; భవిష్యత్తుకు బాటలు వేయడం కూడా. ఒక జాతి తన మూలాలను మరచిపోతే ఆ జాతి ఆత్మను కోల్పోతుంది. పాఠశాలల్లో స్థానిక సాహిత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పిల్లలకు జానపద కథలు వినిపించాలి. గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి. భాషను కాపాడుకోవడం అంటే మన భావాలను కాపాడుకోవడమే. మన సంస్కృతిని గౌరవించడం అంటే మన ఉనికిని గౌరవించడం. ఈ రోజుల్లో ప్రపంచం మొత్తం డిజిటల్ మాధ్యమాల్లో మునిగిపోయింది. ఒక చిన్న వీడియో కోసం గంటల సమయం ఖర్చు చేస్తున్న యువత, ఒక జానపద గేయాన్ని వినడానికి మాత్రం ఆసక్తి చూపడం తగ్గిస్తోంది. ఇది కేవలం అభిరుచుల మార్పు కాదు; సంస్కృతి క్రమంగా దూరమవుతున్న సంకేతం. ఆధునికత అవసరమే కానీ మూలాలను మరిచిపోయే ఆధునికత ప్రమాదకరం. చెట్టు ఎంత ఎత్తుకు ఎదిగినా, దాని వేర్లు నేలలోనే ఉండాలి. అలాగే మనిషి ఎంత ప్రపంచాన్ని చుట్టొచ్చినా, తన సంస్కృతిని మరవకూడదు. ప్రపంచ శాంతికి కూడా సాంస్కృతిక వైవిధ్యం ఎంతో అవసరం. భిన్నత్వాన్ని గౌరవించడం నేర్చుకున్న సమాజంలో ద్వేషానికి స్థానం ఉండదు. ఒకరి భాషను, ఒకరి సంప్రదాయాన్ని, ఒకరి జీవన విధానాన్ని గౌరవించడం ద్వారా మాత్రమే నిజమైన మానవత్వం పెరుగుతుంది. యుద్ధాలు మనుషులను విడదీస్తే, సంస్కృతి మనుషులను కలుపుతుంది. అందుకే ప్రపంచ దేశాలు సంభాషణ, పరస్పర గౌరవం, సాంస్కృతిక పరిరక్షణపై దృష్టి పెడుతున్నాయి. భవిష్యత్తు తరాలకు సంపదగా ఇవ్వాల్సింది కేవలం భూములు, భవనాలు కాదు; మన సంస్కృతి కూడా. మన పెద్దల పాటలు, మన పల్లెల మాటలు, మన పండుగల ఆనందం, మన సాహిత్య సుగంధం నిలిచేలా చూడాలి.

# సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

# చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ–కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న–సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్–టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్‌సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ–పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్–నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్టులనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

## విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సూర్యాపేట జిల్లా పోలీస్ స్టాల్.








**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 22 (అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా యంత్రాంగం అధ్వర్యంలో పట్టనలోని రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 వేల కార్యాచరణలో భాగంగా ఆయా శాఖలు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రగతి అంశాల గురించి స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం, మహిళా భద్రతా, పిల్లల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ మోసాల నివారణ ప్రదర్శన అంశాలపై స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనను జిల్లా కలక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహ జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. సైబర్ మోసాల నివారణ అవగాహన పోస్టర్, మహిళా భద్రత, రోడ్డు భద్రత పోస్టర్లను అవిష్కరించారు. పోలీస్ శాఖ చేపట్టిన అంశాల గురించి ఎస్పి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నిర్మూలన ప్రజలను మరింత చైతన్యవంతం చేయాలని తెలిపినారు. ప్రస్తుతం సమాజంలో పిల్లలను, యువతను, ప్రజలను, విద్యార్థులను గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను మన సమాజం నుండి కూకటి వేళ్ళతో వెలివేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు. ప్రజలకు అత్యాశ చూపి ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఇలాంటి వారి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించినట్లయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్స్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్, ఎస్పి అన్నారు. మహిళలు పిల్లల భద్రతలో భరోసా సెంటర్, షీ టీమ్స్, మానవ అక్రమ రవాణా నిరోధక టీం పటిష్టంగా పనిచేయాలని సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న జీవో నెంబర్ 11 సవరించి వేతనాల పెంపు స్కిల్డ్ వేతనం 32000/-అన్ స్కిల్డ్ వేతనం 30000/- ఇవ్వాలి .. వెంపటి. గురూజీ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :22 (అన్వేషనేత్రం):**

ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల పెంపులో ఐకేపీ విఓఏ , లు, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, ఆశా వర్కర్స్, మధ్యహన్న భోజనకార్మికులు, మెప్మా, ఆర్ పి లు, గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాల పెంపు లో లేకపోవడం దురదృష్ట కరమని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వెంపటి. గురూజీ అన్నారు.

గురూజీ శుక్రవారం విలేకర్ల తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనాల పెంపు ఏక పక్షం గా ఉందని,5 గురు కుటుంబ సభ్యులను ఒక యూనిట్ గా తీసుకుంటే వారు తీసుకునే పోషక ఆహారం బట్టి ప్రభుత్వం 30,000/-నుండి 32000/-వేలకు ఇవ్వాలని అన్నారు.70 రకాల షెడ్యూల్ సంస్థల కు వేతన సవరణ న్యాయ బద్ధంగా జరగ లేదని విమర్శించారు. వేతనాలు సవరించడం కేవలం జీవో 11ను మాత్రమే సవరించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రము లో అంగన్వాడీ, ఐకేపీ విఓఏ , ఆశా, మధ్యాహన్న భోజన కార్మికులు, మెప్మా,ఆర్ పి లకు వర్తించ కుండా వేతనాలు ప్రకటించడం ముఖ్యమంత్రి ద్వంద వైఖరి కి నిదర్శనం అన్నారు. వెట్టి చాకిరీ చేస్తున్న అంగన్వాడీ, బి ఓ ఏ , ఆర్ పి ఆశా, మిడ్డే మీల్స్ వర్కర్స్కు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 28,000/-రుచల కు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకుని కార్మికులకు వేతనాలు పెంచాలని గురూజీ డిమాండ్ చేశారు.రాష్ట్రము అన్ని యూనియన్ కార్మికులనుండి వారి అభిప్రాయాలూ తీసుకోకుండా వేతనాలు పెంచడం, పెంచిన వేతనం కూడ అర కొర వేతనం మాత్రమే పెంచారని అన్నారు.14 సంవత్సరాలనుండి ప్రతి 6నెలలు కోసారి ఢా ను కలిపి కనీస వేతనాలు ప్రభుత్వశీ ప్రకటించాలని, ముఖ్యమంత్రి ఆ విధానం అనుసరించలేదని విమర్శించారు.రాష్ట్రము లోని కార్మికులు ఎవరు సంతృప్తిగా లేరని గురూజీ ఆవేదన వ్యక్తం అన్నారు. కనీస వేతనాలను జోన్లు వారీగా మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలు గా కాకుండా కార్మికులశీదరికి 32000/-వేలకు పెంచాలని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం

పెరిగిన ధరలకు అనుగుణంగా అన్ స్కిల్డ్ 30,000/- వేలు స్కిల్డ్ కార్మికులకు 32000/- వేల కు పెంచాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ, ఐకేపీ వి ఓ ఏ, మెప్మా ఆర్ పి , మధ్యాహన్న భోజన కార్మికులు, పంచాయతీ కార్మికుల కు 30,000/- వేల కు పెంచాలని, ఐకేపీ వి ఓ ఏ లకు, మెప్మా ఆర్పి లకు వ్యక్తిగత అకౌంట్ లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

వేతనాలు పెంచకపోతే అన్ని రంగాల కార్మికులు ఆందోళన పోరాటాలు, సమ్మెలకు వెళతారని ప్రభుత్వం ను గురూజీ హెచ్చరించారు.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

## లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి

## రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' (ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం) ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి







ప్రతిపాదించనున్న బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశించుకున్న టైమ్ లైన్ (క్యాలెండర్) ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు.

ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు .

రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన (పెంచిన) భూముల మార్కెట్ విలువలు (రిజిస్ట్రేషన్ ధరలు) అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశంలో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు.

ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (పీూడఖణ), హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూ), పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశం చేసింది.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు గుండ్లపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామం దేవునిగుడి తండా నిర్మాణంలో ఉన్న శ్రీ మెరమ యాడి దేవాలయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ శ్రీ ఢిల్లీ రమేష్ గారు రూ.20,000 నగదు సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత అభివృద్ధి చెందాలని, దేవాలయం భక్తులకు శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించే పవిత్ర స్థలంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.





ఈ సందర్భంగా శ్రీ ఢిల్లీ రమేష్ గారు మాట్లాడుతూ, మెరమ యాడి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. దేవాలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు చేస్తున్న కృషిని అభినందిస్తూ, సమిష్టి సహకారంతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తికావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, యువ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ,అన్వేషణేత్రం,మే 22 :**

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యంగా రైతులకు రైతు బీమా, రైతు భరోసా, 6 గ్యారంటీల వంటి పథకాలు అందిస్తున్నప్పటికీ వివిధ రంగాల్లో ఇంకా సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వాటి పరిష్కారానికి ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలని, దేశ--కాల--వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. రోజురోజుకూ తగ్గిపోతున్న పశుసంపదను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, సాగునీరు, వైద్య రంగాల్లో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం కూడా అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి





జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం ఆందోళనకరమని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ట్రాక్టర్లు ఏర్పాటు చేసి తడి--పొడి చెత్త



నిర్వహణ చేపట్టినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్నామని, జూన్ 2 నాటికి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ప్రజల కోసం అంకితమైన కార్యక్రమమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు త్వరలో ప్రారంభించనున్న కుటుంబ జీవిత బీమా పథకం గురించి వివరించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకమని అన్నారు. సమస్యల పరిష్కారంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కింద నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ 'అలైవ్--అరైవ్' కార్యక్రమం, రోడ్డు భద్రత చర్యలపై వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జెడ్పి సిఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్ డిఓ పిడి వై శేఖర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# వృద్ధులు, మహిళలే టార్గెట్..
# అంతర్‌జిల్లా దొంగల గ్యాంగ్ అరెస్ట్

### రూ.22 లక్షల బంగారం, కారు స్వాధీనం

### ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ,అన్వేషనేత్రం,మే 22:

హైవేల వెంట వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుస రాబరీలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.22 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు ఆభరణాలు,










హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. కట్టంగూర్, నార్కెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నమోదైన రాబరీ, చైన్‌స్నాచింగ్ కేసుల దర్యాప్తులో భాగంగా సీసీఎస్ పోలీసులు, కట్టంగూర్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు.

నిందితుల వివరాలు:

1. పాకాల ధర్మ తేజ (35), చిన్న బీరెల్లి గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా
2. షేక్ చాంద్ పాషా (28), రావినూతల గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా
3. సయ్యద్ రంజాన్ వలి (27), ఎల్‌బీ సెంటర్, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా

ఇలా వెలుగులోకి.... మార్చి 10న రాత్రి కట్టంగూర్ మండలం ముత్యాలమ్మగూడెం సమీపంలో అయితగొని సునీల్ తన స్నేహితుడితో కలిసి బుల్లెట్ బైక్‌పై వెళ్తుండగా, కారులో వచ్చిన ముగ్గురు దుండగులు వారిపై దాడి చేసి చంపేస్తామని బెదిరించి రెండు తులాల బంగారు గొలుసు లాక్కెళ్లారు. బాధితుడి ఫిర్యాదుతో కట్టంగూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మే 16న నిర్వహించిన వాహన తనిఖీల్లో షేక్ చాంద్ పాషా పట్టుబడ్డాడు. అతడి వద్ద నుంచి నేరాలకు వినియోగించిన ఞా08-ఖీశ-1231 నంబర్ హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను పోలీసులు సాంకేతిక ఆధారాలతో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

హైవేల్లోనే టార్గెట్....

నిందితులు ప్రధానంగా సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య హైవేల వెంట ఒంటరిగా వెళ్తున్న వృద్ధులు, మహిళలు, ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, దాడులతో బంగారు ఆభరణాలు దోచుకునేవారని పోలీసులు తెలిపారు.

ఖమ్మం, కోదాడ, సూర్యాపేట, చౌటుప్పల్ ప్రాంతాల్లో గత ఐదేళ్లుగా డకైటీలు, రాబరీలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతూ మొత్తం 18 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. మహిళలు రాత్రివేళల్లో ఒంటరిగా ఖరీదైన బంగారు ఆభరణాలతో బయటకు వెళ్లవద్దని, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, సీఐ డి. చంద్రశేఖర్ రెడ్డి, శాలిగౌరారం ఇన్‌చార్జ్ సీఐ రాఘవరావు, కట్టంగూర్ ఎస్సై ఎం. రవీందర్, ఎస్సై డి. విజయ్ కుమార్, సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు విష్ణువర్ధనగిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, వహీద్ పాషా, కానిస్టేబుళ్లు సాయి, శివరాజ్, జూనైద్, నరేశ్, నాగరాణి, అలాగే కట్టంగూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రామ్మోహన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఎండి. ముజీబ్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# మశీడారి ప్రభాకర్ అన్న స్ఫూర్తితో సామాజిక తెలంగాణను నిర్మిద్దాం ... ధర్మార్జున్

సూర్యాపేట జిల్లా న్యూస్ మే :22 (అన్వేషనేత్రం ):

తెలంగాణ ఉద్యమ నాయకుడు సూర్యాపేట నియోజకవర్గ టీజేఏసీ కో కన్వీనర్ అమరుడు మ శీడారి ప్రభాకర్ అన్న స్ఫూర్తితో సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణను నిర్మిద్దామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మార్జున్ అన్నారు. మండారి ప్రభాకర్ ఏడవ వర్ధంతి సందర్భంగా స్థానిక జన సమితి జిల్లా కార్యాలయంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తండు నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మ శీడారి ప్రభాకర్ కామ్రేడ్ జన్ను బాయ్, మారోజు వీరన్న మార్గదర్శకత్వంలో విప్లవ బహుజన ప్రజాస్వామిక సామాజిక తెలంగాణ కొరకు ఉద్యమించారని ఆయన కొనియాడారు ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ కిరణ్ ముదిరాజ్ తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్ ఎస్ టి సెల్ రాష్ట్ర నాయకులు ధారావత్ క్రాంతి కుమార్ పెద్దింటి అశోక్ చందు రాము మల్లేష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం ...కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

### మహిళా సంఘాల భవనాలకు వెంటనే నిధులు మంజూరు

### లిక్షేత్రస్థాయిలో రూ.10 లక్షలతో షేడ్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి

### దివ్యాంగ పిల్లల కోసం 342 ప్రత్యేక పరికరాల పంపిణీ

సూర్యాపేట జిల్లా న్యూస్ మే :22 ( అన్వేషనేత్రం):

జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయి అధికారులు సమష్టి ఆలోచనలతో, కలిసికట్టుగా పని చేస్తూ జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి నివేదికపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం స్థానిక రవి మహల్ లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ




నరసింహ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారికి తోడుగా ఉంటారని భరోసా ఇచ్చారు.

#### మహిళా సంఘాల భవనాలకు ప్రాధాన్యత

గ్రామాల్లో మహిళా సంఘాలకు స్వంత భవనాలు లేకపోతే, సంబంధిత ఎంపీడీఓ ద్వారా తగిన ప్రతిపాదనలు పంపించాలని, అలా వచ్చిన ప్రతిపాదనలకు వెంటనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 370కి పైగా భవనాల ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో ఇప్పటికే 200 మహిళా సంఘ భవనాలకు గ్రౌండింగ్ పూర్తి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

అదేవిధంగా, క్షేత్రస్థాయిలో మహిళల సౌకర్యార్థం రూ.10 లక్షల వ్యయంతో షేడ్స్ నిర్మించుకునే అవకాశం ఉందని, వీటి కోసం కూడా త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు.

#### ప్రత్యేక అవసరాల పిల్లలకు చేయూత

దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 50 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూపొందించిన 342 ప్రత్యేక పరికరాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరికరాలను ప్రత్యేకంగా 'అలింకో' కంపెనీ ద్వారా నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ కోరారు. అనంతరం ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ మారకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సమాజంలో యువతను, విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి లాంటి మాదకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించి వేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగాపనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకుని ఆర్థికంగా దోచుకుంటున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మహిళలు, పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్లు, షీ టీమ్స్, మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు మరింత పటిష్టంగా పనిచేస్తూ బాధితులకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల నివారణ, మహిళా భద్రత, రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. పోలీస్ శాఖ తరఫున క్షేత్రస్థాయిలో చేపడుతున్న వివిధ సేవా, రక్షణ కార్యక్రమాలను ఎస్పీ









నరసింహ కలెక్టర్‌కు వివరించారు కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మరణించిన ఇద్దరు ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సిపిఓ కిషన్, డి ఎస్ సి డి ఓ దయానందరాణి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, సర్పంచులు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం

### ప్రజా ప్రభుత్వంలో మాలలకే సీట్లు, పదవులు

### ప్రతి నియోజకవర్గంలో 50 వేల మాదిగ ఓటర్లు

### మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

### బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారం

### మాదిగల మహాశక్తి జండా ఎగరాలని పిలుపు

సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 22 (అన్వేషనేత్రం):

: ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాల కు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, దేవిడ్, మస్తాన్, దయానందశీ, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.










ఈరోజు సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్తాల గ్రామం లో బొజ్జ శ్రీనివాస్ గారు మరణించగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి వారి కుటుంబాని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అంధిచి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన, తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల యాక్షన్ ప్లాన్" లో భాగంగా నారాయణపేట జిల్లా గాయత్రి ఫంక్షన్ హాల్, నారాయణపేటలో జిల్లా సంక్షేమ శాఖ మరియు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు, విశిష్ట అతిథిగా తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి సి. హెచ్. ప్రియాంక గారు, అదనపు కలెక్టర్ శ్రీ ఎస్. శ్రీను గారు, మక్తల్, నారాయణపేట, మద్దూర్, కోస్గి మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు మరియు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అతిథులు ప్రశంసించారు. ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం ఆధారిత జీవనానికి దోహదపడే విధంగా రిట్రోఫిటెడ్ మోటార్ వాహనాలు (34), మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్ (ఎంపవర్ కార్ట్) – – 01, ట్యాబ్‌లు (06) లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి మరియు సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కొత్త ఆలోచనలు, కొత్త అవకాశాలు దివ్యాంగుల జీవితాల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పెద్దన్నలా, ఆత్మీయ బంధువులా అండగా నిలుస్తున్నారని తెలిపారుఅలాగే తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే కల్యాణ లక్ష్మి పథకంతో పాటు అదనంగా రూ.2 లక్షల వివాహ ప్రోత్సాహక బహుమతి అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకు శస్త్ర చికిత్సలు నిర్వహించి సాధారణ జీవితం గడిపేలా చేయడం కోసం "బాల భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ ఉపకరణాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని



అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి సి. హెచ్. ప్రియాంక గారు మాట్లాడుతూ దివ్యాంగ మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున అందించబడతాయని తెలిపారు. దివ్యాంగ మహిళలు తప్పనిసరిగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లలో చేరాలని కోరారు. లిజిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీ ఎల్. రాజేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ దివ్యాంగులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి దివ్యాంగునికి సహాయ పరికరాలు అందజేస్తామని, ఇప్పటివరకు పొందని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

లో ఐఅర్ అడిషనల్ కలెక్టర్ శ్రీ వా. శ్రీను గారు,=ఐూ ఎల్. రమేష్ గారు, డీపీవో సుధాకర్ రెడ్డి గారు, ఇతర జిల్లా అధికారులు మరియు ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ సాయి గారు, లబ్ధిదారులు, దివ్యాంగులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి (ఐబూ)
నారాయణపేట జిల్లా



# పెన్షనర్ సంఘం నేత శ్యామల సత్తయ్యకు ఘనంగా శ్రద్ధాంజలి

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 22:**

పెన్షనర్ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీ శ్యామల సత్తయ్య గురువారం నల్లగొండ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం ఉదయం నల్లగొండ పట్టణంలోని సత్తయ్య స్వగృహానికి చేరుకుని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్యతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుత్తా సుఖేందర్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. సమాజ సేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్,మాజీ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం,ఇంద్రా సేనారెడ్డి, స్వామిగౌడ్, అంజిరెడ్డి, గుత్తా లింగారెడ్డి, ఎస్కే మొయిజ్, రాగి మురళి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదు

### పెన్నా అనంతరామ శర్మ ఆశయాలు యువతకు మార్గదర్శకం : అలుగుబెల్లి నర్సిరెడ్డి, తుమ్మల వీరారెడ్డి

**జిల్లా కేంద్రం,అన్వేషనేత్రం,మే 22 :**

సమ సమాజ స్థాపన కోసం జీవితాంతం కృషి చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పెన్నా అనంతరామ శర్మ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో అనంతరామ శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనిస్టులకు భవిష్యత్తు లేదని కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్తే ఉండదని స్పష్టం చేశారు. అనంతరామ శర్మ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారని, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన నిలిచిపోయారని గుర్తు చేశారు. గ్రామస్థాయి కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం రాష్ట్ర కమిటీ సభ్యుడి



స్థాయికి ఎదిగిందని తెలిపారు. కార్మిక ఉద్యమంలో అనేక యూనియన్ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన నాయకులు, నేటి రాజకీయాలు కలుషితమయ్యాయని విమర్శించారు. స్వార్థ రాజకీయాలతో ప్రజా సమస్యలు పక్కన పడుతున్నాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను విస్మరించాయని ఆరోపించారు. ప్రభుత్వాల మోసపూరిత ప్రకటనలను యువత గుర్తించి, అనంతరామ శర్మ చూపిన పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండంపల్లి సత్తయ్య, బి. పరిపూర్ణాచారి, నలుపు రాజు సైదులు, మన్నెం బిక్షం, రవీందర్, బొల్లు రవీంద్ర కుమార్, పోలే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో జీవ వైవిధ్యం పై విద్యార్థులకు అవగాహన

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 22 (అన్వేషనేత్రం):**

గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అనాజిపురం లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా ఈరోజు విద్యార్థినీ విద్యార్థులకు జీవవైవిధ్యంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలను రక్షించుకోవడానికి పర్యావరణ పరిరక్షణ మన తప్పని తక్షణ కర్తవ్యమని అన్నారు. సహజ వనరులను పొదుపుగా వాడుకోవడం మొక్కలను నాటడం మరియు సంరక్షించడం, కాలుష్య నివారణకు కృషి చేయడం, జల సంరక్షణ చేయడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని తిరస్కరించడం తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, కార్యవర్గ సభ్యులు గుండా కిరణ్, సభ్యుడు కే సంపత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, గురుచరణ్, డాక్టర్ క్రాంతికుమార్, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.




# వివిధ గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**నల్లగొండ,నకిరేకల్,అన్వేషనేత్రం, మే 22 :**

నకిరేకల్ పట్టణానికి చెందిన గంగాధర శాంతమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందగా, వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అదే విధంగా గొల్లోజు పద్మ గారి మృతితో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు నవ్య గారు అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి మృతదేహానికి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కూకుట్ల కృష్ణయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వేములపల్లి మండలం అమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశబోయిన వెంకటరాములు గారి మృతితో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే నార్కట్‌పల్లి మండలం జువ్విగూడెం గ్రామానికి చెందిన గోలేపు రాములమ్మ గారి మృతితో వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు.







RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





# ఐపీఎల్ 2027లో ధోనీ ఆడటం కష్టమేనా?





ఐపీఎల్ క్రికెట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు ఎంఎస్ ధోనీ అంటే ఒక ప్లేయర్ మాత్రమే కాదు, అతను ఒక ఎమోషన్. ఈ 2026 సీజన్‌లో ధోనీని మైదానంలో చూడాలి అని ఎంతో మంది ఆశపడ్డా, గాయం కారణంగా ఒక్క మ్యాచ్‌లోనూ బ్యాట్ పట్టలేదు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. అయితే సోమవారం రాత్రి చెపాక్ మైదానంలో ఒక అద్భుతమైన సీన్ హైలెట్ అయ్యింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ధోనీ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టడంతో స్టేడియం మొత్తం మారుమోగిపోయింది. కానీ అదే సమయంలో ఆయన తన ప్రాణ స్నేహితుడు, మాజీ సహచరుడు సురేష్ రైనాతో అన్న కొన్ని మాటలు ఇప్పుడు ఫ్యాన్స్ గుండెల్ని పిండేస్తున్నాయి. సోమవారం రాత్రి చెన్నైలోని చేపాక్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య కీలక మ్యాచ్ జరిగింది. ఈ హోరాహోరీ పోరులో చెన్నై జట్టు 5 వికెట్ల తేడాతో ఎస్ఆర్‌హెచ్ చేతిలో ఓటమి పాలైంది. ఈ ఓటమితో ఫ్యాన్స్ నిరాశ చెందినప్పటికీ, మ్యాచ్ ముగిసిన తర్వాత వాళ్లకు ఒక పెద్ద సర్ ప్రైజ్ దొరికింది. ఈ సీజన్‌లో హోమ్ గ్రౌండ్‌లో సీఎస్‌కేకి ఇదే ఆఖరి మ్యాచ్ కావడంతో, ఎంఎస్ ధోనీ మైదానంలోకి వచ్చారు. టీమ్ మెంబర్స్‌తో కలిసి ఫొటోలు దిగడమే కాకుండా, స్టేడియం మొత్తం చుట్టూ తిరుగుతూ అభిమానులకు అభివాదం చేశారు. ఈ ల్యాప్ ఆఫ్ ఆనర్ చూస్తుంటే ధోనీ ఇక క్రికెట్‌కు పూర్తిగా గుడ్ బై చెప్పేస్తున్నారా అన్న అనుమానాలు ఫ్యాన్స్‌లో మొదలయ్యాయి. ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వచ్చిన సురేష్ రైనా, గ్రౌండ్‌లో ధోనీని కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ ఇద్దరు దిగ్గజాలు చెన్నై జట్టుకు ఎన్నో గొప్ప విజయాలు అందించారు. ఈ సందర్భంగా రైనా ఐపీఎల్ 2027లో ఆడటం గురించి ధోనీని అడిగారు. ఆ సంభాషణ వివరాలను రైనా స్వయంగా వెల్లడించారు. "నేను ధోనీతో అన్నాను.. నువ్వు ఐపీఎల్ 2026కి ఎలాగో మిస్స్ డ్ కాల్ ఇచ్చావు కాబట్టి ఇది కౌంట్ అవ్వదు, నువ్వు కచ్చితంగా వచ్చే ఏడాది ఆడాల్సిందే అని చెప్పాను. దానికి ధోనీ స్పందిస్తూ.. నా శరీరం ఇప్పుడు కొంచెం బలహీనపడింది, మునుపటిలా సహకరించడం లేదు అని అన్నాడు" అని రైనా చెప్పారు. ధోనీ నోటి నుంచి ఈ మాట వినడంతో అభిమానులు ఎమోషనల్ అవుతున్నారు. ధోనీ ఆ మాట అన్నప్పటికీ రైనా మాత్రం వదిలి పెట్టలేదు. "నువ్వు ఏం చెప్పినా మేము నమ్మం, వచ్చే ఏడాది నువ్వు ఖచ్చితంగా గ్రౌండ్‌లోకి రావాల్సిందే అని నేను ధోనీతో గట్టిగా చెప్పాను" అని రైనా నవ్వుతూ గుర్తు చేసుకున్నారు. అయితే వచ్చే ఏడాది ఆడాలా వద్దా అనేది పూర్తిగా ధోనీ వ్యక్తిగత నిర్ణయం అని, ఆయన ఎప్పుడూ పాజిటివ్‌గానే ఆలోచిస్తారని రైనా ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టీమ్‌లోని యువ ఆటగాళ్లతో ధోనీ మంచి అనుబంధాన్ని కలిగి ఉన్నారని, ఆయన జట్టుతో కలిసి ప్రయాణించడం ప్లేయర్స్‌లో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది అని రైనా వివరించారు. మ్యాచ్ ముగిసిన తర్వాత జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సీఎస్‌కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు కూడా ధోనీ భవిష్యత్తుపైనే ప్రశ్నలు ఎదురయ్యాయి. దీనిపై ఫ్లెమింగ్ స్పందిస్తూ వచ్చే సీజన్‌లో ధోనీ ఉంటారా లేదా అనేది పూర్తిగా ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది అని చెప్పారు. "ధోనీ ఈ ఏడాది మ్యాచ్‌లు ఆడకపోయినా జట్టుతోనే ఉన్నాడు. యువ ఆటగాళ్లకు గైడెన్స్ ఇవ్వడంలో ఆయన పాత్ర చాలా పెద్దది. టీమ్‌పై ఆయన ప్రభావం ఎప్పుడూ ఉంటుంది. అయితే వచ్చే ఏడాది ఆడే విషయం మాత్రం మేనేజ్‌మెంట్ చూసుకుంటుంది, నా చేతుల్లో ఏమీ లేదు" అని ఫ్లెమింగ్ క్లారిటీ ఇచ్చారు. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం ఒక మార్పు దశలో ఉంది. ధోనీ స్థానాన్ని భర్తీ చేసేలా భవిష్యత్తు తరాల కోసం కొత్త ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంటున్నామని ఫ్లెమింగ్ చెప్పారు. "మేము ఈ సీజన్‌లో కొంతమంది కొత్త ప్లేయర్స్‌ను ఇంట్రడ్యూస్ చేశాము. వాళ్లు భవిష్యత్తులో సీఎస్‌కేకి కీలక ఆటగాళ్లు అవుతారని నమ్ముతున్నాము. క్రికెట్‌లో ఫలితాలను బట్టే జడ్జ్ చేస్తారు అనేది నిజం, కానీ జట్టు భవిష్యత్తు కూడా మాకు ముఖ్యమే" అని కోచ్ అభిప్రాయపడ్డారు. ధోనీ లేకపోయినా జట్టును బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన మాటలను బట్టి అర్థమవుతోంది. ఎంఎస్ ధోనీకి ప్రస్తుతం 44 ఏళ్ల వయసు ఉంది. ఈ వయసులో ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం, అందులోనూ వికెట్ కీపింగ్ చేయడం అంత సులభం కాదు. ఈ సీజన్‌లో ఆయన గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడానికి కారణం కూడా ఇదే. శరీరం సహకరించడం లేదు అని ధోనీ స్వయంగా ఒప్పుకోవడం చూస్తుంటే, ఆయన ఐపీఎల్ కెరీర్ ముగింపు దశకు వచ్చేసింది అని స్పష్టమవుతోంది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో మెగా వేలం ఉండటంతో, చెన్నై జట్టు ధోనీని ప్లేయర్‌గా రిటైన్ చేసుకుంటుందా లేదా అనేది ఇప్పుడు పెద్ద సస్పెన్స్‌గా మారింది.

# సంజు శాంసన్ సరికొత్త రికార్డు

ఇండియన్ ప్రీమియర్ లీగ్  లో మహేంద్ర సింగ్ ధోని సుదీర్ఘకాలంగా ఏలుతున్న ఒక అరుదైన రికార్డుల లిస్టులో సంజు శాంసన్ తన పేరును లిఖించుకున్నాడు. సోమవారం చెపాక్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్  జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ ఈ అద్భుతమైన ఘనత సాధించాడు. ఒకే ఐపీఎల్ సీజన్ లో సీఎస్‌కే తరపున ఒక వికెట్ కీపర్ గా అత్యధిక పరుగులు చేసిన ఎంఎస్ ధోని రికార్డును ఆయన బద్దలు కొట్టాడు. ఇంతకుముందు ధోని 2013 ఐపీఎల్ సీజన్ లో 16 ఇన్నింగ్స్ ఆడి 461 పరుగులు సాధించాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది.



# మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం

### క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణెశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణెశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.

# 23న భోపాల్‌లో పెద్ది సందడి

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ నగరాల్లో దీని స్పెషల్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావిస్తోంది. తాజాగా ముంబయిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగిన విషయం తెలిసిందే. దీని తర్వాత మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనున్నారు. భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్ కోసం టీమ్ పనులు ప్రారంభించింది. తాజాగా భోపాల్‌లోని బీహెచ్ఈఎల్ గ్రౌండ్స్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 'పెద్ది'నుంచి వచ్చిన రెండు పాటలు సూపర్ హిట్‌గా నిలిచి కోట్లలో వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు స్పెషల్ సాంగ్ రానుండడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు తెలిపారు. ఆ పాట ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ బ్లాస్ట్ అని పేర్కొన్నారు. ఇక తాజాగా విడుదలైన 'పెద్ది' ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 63 మిలియన్ల వ్యూస్ వచ్చినట్లు టీమ్ తెలిపింది. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ అది ట్రెండింగ్‌లో ఉందని పేర్కొంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తోన్న ఈ సినిమాలో శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434